# ఆదిత్య హృదయము

శ్రీ పి. మోహన్, విజయనగరం.

మన వేద సాహిత్యానికి కేంద్ర బిందువు 'కమలబాంధవుడు'. పంచ భూతాల్లో మధ్యముడు ప్రకాశప్రదాత, వెలుగులనేత 'పూషుడు'. వెన్నుని వలకన్ను 'సూర్యుని' వేదోపనిషత్తులు వేనోళ్ల కీర్తించాయి.

మానసిక, హృదయ సంబంధమైన అద్వితీయ సుగుణనిలయమైన 'వేడివేలుపు' ను పురాణ, శృతి, స్మృతులు ఉన్నతోన్నత పీఠంపై నుంచి బహుధా కొనియాడాయి. మర్త్యులమైన మనం ఆదిత్యుని 'చెయివుల సాకిరి' (కర్మ సాక్షి) గా గౌరవించాం. ఆర్ష పరాయణుడైన మానవుడు తొలిసారిగా ఆ ప్రొద్దుకు ప్రొద్దున్నే మ్రొక్కులిడే వాడు.

పవిత్ర రామాయణ యుద్ధకాండలో మరులుగొల్పే అందాల భక్తిపూర్వక 'అర్క' స్తుతి దర్శనమిస్తుంది. భయంకర సమరంలో రావణ దారుణ పుత్రుడైన 'ఇంద్రజిత్' కు ఓటమి సంభవిస్తుంది. అసుర పక్షంలో అనేక రాక్షసవీరులు మృతి చెందుతారు.

మూర్ఛపడిన రావణ బ్రహ్మను గమనించి అతని సారధి రథాన్ని వెనక్కి మళ్లించి తన ప్రభువును రక్షిస్తాడు. తన అనుమతి లేనిదే మళ్లించినందుకు పది తలలవాడు సారధిని చీవాట్లు పెట్టినా, తనను రక్షించినందుకు ప్రశంసా పూర్వకంగా ఆ సారధికి ఓ అందాల హారాన్ని బహూక రిస్తాడు.

ఈ బద్ధ శత్రువును ఏ విధంగా పని పట్టాలో ఆలోచిస్తూ రాముడు తల పంకిస్తాడు. ఆ సమర సమయంలో వేలాది సుమనస్సులు (దేవతలు) ఆకాశంలోంచి ఈ భయంకర సమరాన్ని తిలకిస్తుంటారు. వారిలో అగస్త్యుడొకడు. అగస్త్యుడు రాముని ముందు ప్రత్యక్షమౌతాడు. 'ఎదరి' ని సంహరించేందుకు కావలసిన సులభాతి సులభమార్గాన్ని అందిస్తూ కష్టసమయంలో ఓ వీరునకు కావాల్సిన నైతిక బలాన్ని సమకూరుస్తూ రామునకు 'ఆదిత్య హృదయ స్తోత్రాన్ని' ఉపదేశిస్తాడు.

సూర్యస్తోత్ర మహిమను కీర్తిస్తూ, రాక్షసరాజును సంహరించేందుకు సూర్యుని వశం చేసుకొని అతడి దివ్యాశీస్సులతో విజయం సాధించే వరాన్ని అగస్త్య మహర్షి రామునకు ప్రసాదిస్తాడు.

ఈ కీర్తన ఓ దివ్య రహస్యం. ఎంత రమ్యమో అంత పవిత్రమూను. అది పురాతనమూ,చిరంతనమూను. ఈ మేల్కొల్పు కీర్తన సర్వ శత్రు విజయ హేతువు. శాంతి, సర్వసౌభాగ్యప్రదాత కూడ. యావద్విశ్వానికీ కాంతిని ప్రసాదించే ఆ ప్రభాకరుని పూజించమని ఆ మహర్షి ధర్మ మహావీరుడైన రాముని ప్రబోధిస్తాడు.

యోగ సూత్రాల్లో అన్ని స్థానాలకూ అధినేత అయిన 'ఏడు గుఱ్ఱముల తేరెక్కు జోదును' కీర్తించమంటాడు. అతడే జ్ఞానమూ, జ్ఞేయమూను. పదునాలుగు భువనాలకూ వెలుగులు ప్రసాదించే వేడి వెలుగు అతడే. సూర్య స్తోత్రం ఫలప్రదమనీ, విజయ హేతువనీ కీర్తిస్తూ వేనోళ్ల వివరిస్తాడు.

'చదలువూనికమ్ము' సర్వాంతర్యామి. దైవాత్మ స్వరూపమే ఈ 'పచ్చ గుర్రాల వజీరుడు'. అన్నింటినీ వెలిగించే, అంతటా వెలుగిచ్చే పవలు సేయు వేలుపు అతడే – ప్రభా ప్రపూర్ణుడు. తన కాంతి పుంజాలను సర్వత్రా వ్యాపింపజేసే 'రేవెల్గు జోడు' అతడే. అందుకే 'రశ్మి భావనుడుక గా ఆ 'చీకటిగొంగ' కు ప్రతీతి.

దేవదానవ కోటినీ వారి భువనాలనూ రక్షించే రక్షకస్వామి 'రవి'. సృష్టికర్త చతుర్ముఖ బ్రహ్మగా సిద్ధులైన యోగులకు ప్రత్యక్షమైన ఆ ప్రాచదువుల పెట్టియ' కు ఒళ్లంతా బంగారమే! అందుకే హిరణ్యగర్భుడైనాడు. స్థితికారకుడైన విష్ణుతత్త్వం ఈ 'ఎర్రని వేలుపు' కావున సర్వభువన పాలకుడతడే. సర్వ శుభంకరుడైన వాడు కాబట్టి శివతత్త్వ సమన్వితుడీ 'నిమము సూడు'.

తన ప్రజలకు తానే ప్రువు కాబట్టి ప్రజాపతి ఈ 'జంటారుమేనుల సామియే!' సర్వసంపదల అధినేత కుబేరుడూ ఈ 'గాములరేడే' సర్వ వినాశ హేతువైన కాలావతారం ఈ వుుువ్వేలుపుల యిక్కయే. సర్వ జీవరాసులపై జీవామృ తాన్ని విరజివేమ్మ అవ్మృతాంశువూ ఈ మ్రొక్కుల దేవరే! సర్వ ధర్మ సూత్రాలనూ వూర్చి ప్రసాదించిన సర్వ వునువుల అపరావతారవుూ ఈ 'జిక్కవల రేడే'. నీటిని సవుకూర్చే వర్షాధిపతీ ఈ 'చాయమగడే!'

వీరుగాక, విత్తనప్రదాతయైన పితృ తత్త్వం కూడ ఈ 'వేయిచేతుల రేడే!' అష్ట వసువుల ప్రతిరూపం ఈ అర్కుడే. అయువూత్మా బ్రహ్మలో 'నేను' యీూ అరుణుడే. యోగ సాధకులకూ ముముక్షువులకూ లక్ష్యం ఆత్మ తత్త్వం యీ వెలుగులయెకి మీడే. సర్వ భవ రోగాల నివారణకూ మూలమైన యీ 'మింటి తెరువరి' సర్వజీవరాసుల సంతోష ప్రదాతలు అశ్వినీ దేవతల ప్రతిరూపమే. వురుత్తులతో వునువులతో విడరాని అనుబంధం యీ తమ్మివాల్గంటి మగనిదే.

సర్వజీవరాసులకూ జీవశక్తిని ప్రసాదించే, ఊపిరిపోసే వాయువూ యీ 'జగము చుట్టమే!' గార్హ పత్యాగ్నిలో అగ్ని స్వరూపుడూ యీ 'జగవు కన్నే'. షడ్రుతువుల సృష్టికర్త ప్రజా – ప్రజాపతీ యీ పోరనీల్గెడు మొనగాండ్రపోవుదారి!

ఈ విధంగా అగస్త్యుడు ఆదిత్యుని రూప గుణశక్తిలావణ్యాలను విశదపరుస్తాడు. సూర్యశీర్వాదాలు పొందే దివ్య మంత్ర రాజాన్ని ఉపదేశించి శ్రీరాముని మనసారా ఆశీర్వదిస్తాట్ట!

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.

# తిరుమలలో మీరు దర్శించదగ్గ ప్రదేశాలు

| | | |
|---|---|---|
| స్వామి పుష్కరిణి | : | శ్రీవారి ఆలయం ప్రక్కనే వున్న అతి పవిత్ర ప్రదేశం ఇది. శ్రీవారి దర్శనానికి ముందు ఇక్కడ స్నానం చేయాలి. ఈ పుష్కరిణీ స్నానంవల్ల మీ శరీరమేకాదు ఆత్మా పవిత్రం అవుతుంది. |
| ఆకాశగంగ | : | ఈ జలపాతం శ్రీవారి ఆలయానికి మూడు కిలోమీటర్ల దూరంలో వుంది. ఇక్కడ స్నానం చేస్తే పాపాలన్నీ తొలగి పోతాయని నమ్మకం. |
| పాపవినాశనం | : | శ్రీవారి ఆలయానికి వుూడు కిలోమీటర్ల దూరంలో వుంది. |
| తుంబురు తీర్థం | : | శ్రీవారి ఆలయానికి 16 కి.మీ. దూరంలో వుంది. |
| శిలాతోరణం | : | శ్రీవారి ఆలయానికి 1 కి.మీ. దూరంలో వుంది. సహజ సిద్ధంగా ఏర్పడిన శిలాతోరణం ఇది. |
| ఆస్థాన వుండపం | : | శ్రీవారి ఆలయానికి ఎదురుగా వుంది. ధర్మ ప్రచార పరిషత్తువారు నిత్యం హరికథలు, భజనలు, సంగీత కచ్చేరీలు తదితర ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. |
| శ్రీవేంకటేశ్వర ధ్యాన జ్ఞాన మందిరం (ఎస్.వి. మ్యూజియం) | : | ఈ కాంప్లెక్సు దాదాపు 4 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించారు. భవన నిర్మాణమే చాలా అద్భుతంగా వుంటుంది. ప్రాచీన శిల్పాలు, ఫోటోలు తదితరాలను ఇక్కడ దర్శించవచ్చు. |

★ ★ ★ ★